## పదిలో మండల స్థాయిలో టాపర్‌కు సన్మానం



కీర్తనను సన్మానిస్తున్న బీఆర్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బూడిద రాంరెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 3 : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండల స్థాయిలో టాపర్‌గా నిలిచిన మండలి కీర్తనను బీఆర్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బూడిద రాంరెడ్డి మంగళవారం సత్కరించి రూ. 10వేల నగదును అందజేశారు. మజీద్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్‌రెడ్డి చొరవతో మండల పరిధిలోని మరో నాలుగు స్కూళ్ల విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో తెలుగు టీచర్ రమేశ్‌కృష్ణ, మరో నాలుగు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు జ్యోతి, వెంకటేశ్, మేడిపల్లి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



షాబాద్, జూన్ 3: పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలుసుకున్నారు. షాబాద్ మండల పరిధిలోని రేగడిదోస్వాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 2004–05 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు మంగళవారం ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 20ఏండ్ల తర్వాత చిన్ననాటి స్నేహితులందరూ కలుసుకోవడంతో ఒకరినొకరూ అప్యాయంగా పలకరించుకున్నారు. అప్పట్లో వారికి పాఠాలు బోధించిన గురువులను పిలిపించి సన్మానించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు కల్యాణి, శ్రీనివాస్, రాజు, భూషణ్, అనంతలక్ష్మి, సరస్వతి, పూర్వ విద్యార్థులు రాజారత్నం, మహేందర్, ఆనందం, గోవర్ధన్, సుదర్శన్, పద్మ, విజయలక్ష్మి, అనురాధ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పరిశుభ్రత... అందరి బాధ్యత



మెప్మా ఆధ్వర్యంలో తయారు చేసిన వివిధ రకాల వస్తువుల ప్రదర్శనను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ సునీతారెడ్డి

షాద్‌నగర్‌టౌన్, జూన్ 3 : పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యతని షాద్‌నగర్ మున్సిపల్ కమిషనర్ సునీతారెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో తయారు చేసిన వివిధ రకాల వస్తువుల ప్రదర్శనను ఆమె పరిశీలించారు. అలాగే పట్టణంలో అధికారులు శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, అసిస్టెంట్ ఇంజనీర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మెప్మా విభాగం రిసోర్స్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి

- జిల్లా వ్యవసాయాధికారి నర్సింహారావు, ఈఈటీ డైరెక్టర్ జగన్మోహన్‌రావు
- గ్రామాల్లో రైతులకు అవగాహన సదస్సులు



ఇబ్రహీంపట్నం : రైతులకు విత్తనాలు అందజేస్తున్న వ్యవసాయ శాఖ జిల్లా అధికారి నర్సింహారావు, ఈఈటీ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, జూన్ 3 : రైతులు నాణ్యమైన వరి విత్తనాలు వాడి అధిక దిగుబడులు సాధించాలని రంగారెడ్డి జిల్లా వ్యవసాయాధికారి నర్సింహారావు, జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం ఈఈటీ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఉప్పరిగూడ రైతువేదికలో రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న వరి విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జీవన ఎరువులు వాడి...రసాయన ఎరువుల వినియోగం తగ్గించుకోవాలని సూచించారు. నాణ్యమైన వరి విత్తనోత్పత్తిలో భాగంగా కేఎన్‌ఎం 1638 వరి విత్తన కిట్లు గ్రామానికి చెందిన ముగ్గురు రైతులకు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీఏ సుజాత, మండల వ్యవసాయాధికారి విద్యాధరి, ఏఈవో శ్రవణ్‌కుమార్, సృజన, రాష్ట్ర ఉత్తమ రైతు మొద్దు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వెల్‌జర్లలో..

**షాద్‌నగర్‌రూరల్ :** ఫరూఖ్‌నగర్ మండలం వెల్‌జర్లలోని రైతు వేదికలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో చేపట్టిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే కార్యక్రమంలో షాద్‌నగర్ ఇన్‌చార్జి ఏడీఏ నిశాంత్‌కుమార్ రైతులకు అవగాహన కల్పించడంతో పాటు విత్తనాలను అందజేశారు. నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలోని 108మంది రైతులకు నాణ్యమైన కేఎన్‌ఎం 1638 అనే రకం 10కేజీల బ్యాగులను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయం విశ్వవిద్యాలయ విత్తన శాస్త్రవేత్త హరీశ్‌కుమార్, ఏఎంసీ డైరెక్టర్లు సురేశ్, వెంకట్‌రెడ్డి, ఏఈవో గోవర్ధన్, తేజ్, ప్రణిత, రాంబాబు, మహేందర్, రైతులు పాల్గొన్నారు.

### మోతాదు మించొద్దు

**కడ్తాల్ :** రైతులు పంటల సాగులో అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గీతముదిరాజ్, వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి అన్నారు. రసాయన ఎరువులను అధిక మోతాదులో వాడవద్దని రైతులకు సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తనం–రైతన్నకు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన 32 మంది రైతులకు వరి మినీకిట్లను అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీఏ శోభారాణి పీఏసీఎస్, ఏఎంసీ డైరెక్టర్లు వెంకటేశ్, నరేశ్‌నాయక్, వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ప్రసూన్న, ఏవో శ్రీలత, ఏఈవోలు కశ్యప్, శ్రీకాంత్‌రెడ్డి, అభినవ్‌రెడ్డి, అనూష, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహాముదిరాజ్, బీచ్యానాయక్, హన్మానాయక్, యాదయ్య, రాజేందర్‌గౌడ్, లక్పతినాయక్, కృష్ణ, ఇమ్రాన్, షాబుద్ధీన్, బాలరాజు, అశోక్, రవి, భానుకిరణ్, రైతులు జంగారెడ్డి, రాములుయాదవ్, జంగయ్యయాదవ్, ధర్మానాయక్ పాల్గొన్నారు.

### మెళకువలు పాటించాలి

**షాబాద్ :** రైతులు పంటల సాగులో మెళుకువలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని జయశంకర్ విశ్వవిద్యాలయం కీటక శాస్త్ర విభాగం ప్రొఫెసర్ నరేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మండల పరిధిలోని అభ్యుదయ రైతులకు వరి, జొన్న విత్తనాల మినీకిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏవో వెంకటేశం, ఏఈవోలు రాజేశ్వరి, కిరణ్మయి, లిఖిత, గీత, వివిధ గ్రామాల నుంచి ఎంపిక చేసిన అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు.



షాద్‌నగర్‌రూరల్ : నాణ్యమైన విత్తనాల ఎంపికపై అవగాహన కల్పిస్తున్న ఇన్‌చార్జి ఏడీఏ నిశాంత్‌కుమార్

### అభ్యుదయ రైతులకు..

**మొయినాబాద్ :** మండల పరిధిలో ముగ్గురి నుంచి ఐదు గురు అభ్యుదయ రైతులకు వ్యవసాయ పరిశోధన కేంద్రం ద్వారా నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేస్తామని మొక్కజొన్న పరిశోధన సంస్థ అధిపతి, శాస్త్రవేత్త డాక్టర్ ఎం సుజాత అన్నారు. మంగళవారం మండల పరిధిలో పలువురు రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనురాధ, ఏఈవోలు కుమార్, సునీల్, రైతులు పాల్గొన్నారు.

### రైతులకు విత్తనాల పంపిణీ

**నందిగామ :** మండలంలోని రైతు వేదికలో మంగళవారం మండల వ్యవసాయ శాఖ అధికారి రామశివరావు ఆధ్వర్యంలో రైతులకు కేఎన్ ఎమ్ 1638 అనే రకం 10కిలోల వరి విత్తనం బస్తాలు అందజేశారు. అంతకు ముం దు శాస్త్రవేత్త పద్మ పాల్గొనియ పంటల సాగుపై రైతులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏఈవోలు రవి, వెంకటేశ్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

### 63 మంది రైతులకు..

**యాచారం :** మండల కేంద్రంలోని రైతు వేదికలో 63 మంది అభ్యుదయ రైతులకు యశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త ఎల్. కృష్ణ నాణ్యమైన కేఎన్‌ఎం 1638 అనే రకం వరి 10కిలోల బ్యాగ్ విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవినాథ్, వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు ఉన్నారు.

### అల్వాలలో..

**కేశంపేట :** మండల పరిధిలోని ఆయా గ్రామాల నుంచి ఎంపిక చేసిన అభ్యుదయ రైతులకు విత్తనోత్పత్తి ద్వారా భద్రపరిచిన విత్తనాలను ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త శ్రీదేవి మంగళవారం రైతులకు అందజేశారు. మండల పరిధిలోని అల్వాల గ్రామ రైతు వేదికలో ఏవో శిరీష ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఈవోలు వినయ్, నిఖిల్, సుధ, ప్రశాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### మాడ్గులలో..

**మాడ్గుల :** మండల కేంద్రంలోని రైతువేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జయశంకర్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త సమీర్ హాజరై రైతులకు విత్తనాలు అందజేశారు. కార్యక్రమంలో ఏవో అరుణ కుమారి, ఏఈవోలు ప్రసన్న, జ్యోత్స్న, ప్రియాంక, రాజేశ్ నాయక్, నవ్య, భార్గవి, రైతులు పాల్గొన్నారు.



షాద్‌నగర్‌టౌన్ : రోగులకు పాలు, బ్రెడ్లను అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## రైతుల పక్షపాతి మాజీ మంత్రి హరీశ్‌రావు

షాద్‌నగర్‌టౌన్, జూన్ 3: బీఆర్‌ఎస్ హయాంలో కేసీఆర్ సారథ్యంలో రైతుల పక్షపాతిగా భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా హరీశ్‌రావు ఎన్నో సేవలు చేశారని షాద్‌నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ కొందూటి నరేందర్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు వంకాయల నారాయణరెడ్డి అన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు జన్మదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో మంగళవారం కేక్ కట్ చేశారు రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్‌నాయక్, వీరేశంగుప్తా, వెంకట్‌రాంరెడ్డి, బచ్చలి నర్సింహులు, శేఖర్, శంకర్, రవియాదవ్, హరికృష్ణ, గౌస్ జానీ, శ్రీనివాస్, జంగయ్య, రాహుఫ్, రమేశ్, భువనేశ్వర్, అశోక్, రాఘవేందర్, శివ, శరత్, సుశాంత్, శ్రీశైలం, సందీప్‌సింగ్, మల్లేశ్, నవీన్, అభిలాశ్, రాజశేఖర్, భాస్కర్, రాకేశ్, సంజునాయక్, శ్రీకాంత్, తేజ, పవన్, సాయితేజ, జగన్‌నాయక్ పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**కడ్తాల్ :** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కంబాల పరమేశ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మాజీ మంత్రి హరీశ్‌రావు పుట్టిన రోజు సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఆయన కేక్ కట్ చేసి... నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం మైసిగండి మైసమ్మతల్లి ఆలయంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు లక్ష్మణాచారి, వెంకటేశ్, దశరథ్‌నాయక్, ఆనంద్, ఎల్ఎన్ రెడ్డి, శ్రీనుగుప్తా, లాయక్ అలీ, హెచ్‌ఆర్ మహేశ్, చంద్రమౌళి, రమేశ్ నాయక్, పాండు, గోపాల్, లక్ష్మయ్య, వినోద్, యాదయ్య, బాలకృష్ణ, రమేశ్‌యాదవ్, బీరప్ప, రవి, మహేశ్‌యాదవ్, అంజి, రవి, సురేశ్, శ్రీకాంత్, సాయికుమార్, శేఖర్, బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రికి శుభాకాంక్షలు


మాజీ మంత్రి హరీశ్‌రావును మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కడ్తాల్, తలకొండపల్లి మండలాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్ గుప్తా, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

### అసెంబ్లీలో ప్రస్తావించండి

**ఆమనగల్లు :** రైతన్నల సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించాలని డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్ గుప్తా మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్‌లో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్‌గుప్తా మాజీ మంత్రి హరీశ్ రావు జన్మదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి, వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహ్మారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ నాలపురం శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

### పులుసుమామిడిలో..

**కొందుర్గు :** మండల పరిధిలోని పులుసుమామిడిలో హరీశ్‌రావు జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు నర్సింహులు, రవీందర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, సయ్యద్ హాఫీజ్, రామచంద్రయ్య, రాజారామేశ్వర్‌రెడ్డి, మల్లేశ్, నర్సింహులు, బాల్‌రాజ్, కృష్ణ, శ్రీను, చంద్రశేఖర్, శ్రీనివాస్, గణేశ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్ : నాయకులతో కలిసి కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పరమేశ్

# భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు



ఇబ్రహీంపట్నం : ముకునూరు సదస్సులో పాల్గొన్న ఆర్డీవో అనంతరెడ్డి



కడ్తాల్ : మక్తమాదారంలో రెవెన్యూ సదస్సును పరిశీలిస్తున్న కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, జూన్ 3 : గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని ఆర్డీవో అనంతరెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గం పరిధిలోని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయి. ముకునూరులో నిర్వహించిన సదస్సులో ఆర్డీవో పాల్గొని రైతుల సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సునీత పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని కప్పాడులో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.

### చీదేడు, తిప్పాయిగూడలో..

**మంచాల :** మండల పరిధిలోని చీదేడు, తిప్పాయిగూడ గ్రామాల్లో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులను మంగళవారం ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతుల భూసమస్యలు పరిష్కరించుకోవడానికి ఈ సభలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు అందజేసిన ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కేవీవీ ప్రసాద్‌రావు, ఆర్ఐ శ్రీనివాస్, రికార్డింగ్ అసిస్టెంట్ యాట భాస్కర్, నాయకులు, రమాకాంత్‌రెడ్డి, కొంగరవిష్ణు వర్ధన్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### మక్తమాదారంలో..

**కడ్తాల్ :** గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించడానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కందుకూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మక్తమాదారంలో తహసీల్దార్ ముంతాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు భూ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గీత, వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, నాయకులు నర్సింహ, నరేశ్‌గౌడ్, యాదగిరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**షాబాద్ :** భూ సమస్యల పరిష్కారం కోసంగ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పోలారంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడారు. మండల పరిధిలోని పోలారం, బొబ్బిలి గ్రామాల్లో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, తహసీల్దార్ ఎండీ అన్వర్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### మేడిపల్లిలో..

**మొయినాబాద్ :** మండల పరిధిలోని మేడిపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 20వరకు గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ గౌతమ్‌కుమార్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

### వనంపల్లి, కొంపల్లిలో..

**కొందుర్గు :** చౌదరిగూడ మండలంలోని వనంపల్లి, కొంపల్లి గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జగదీశ్వర్, పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, నాయకులు రాజు, సయ్యద్ సాధిక్, మంగులాల్‌నాయక్, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

### రాంనూంతలలో..

**ఆమనగల్లు :** మండల పరిధిలోని రాంనూంతలలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 9మంది రైతులు భూసమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు అందజేశారని తహసీల్దార్ లలిత తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యాలయ సిబ్బంది, నాయకులు శ్రీనునాయక్, పంతునాయక్, రైతులు పాల్గొన్నారు.

### 27 సమస్యలు పరిష్కారం

**చేవెళ్ల టౌన్/చేవెళ్ల రూరల్ :** రెవెన్యూ సదస్సుల్లో అందిన ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామని ఆర్డీవో చంద్రకళ తెలిపారు. చేవెళ్ల రెవెన్యూ డివిజన్ పరిధిలోని చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్, శంకర్ పల్లి మండల పరిధిలోని 8 గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుంచి 332 వినతులు వచ్చాయని, వాటిలో 27 ఫిర్యాదులను పరిష్కరించి అక్కడికక్కడే ప్రొసీడింగులు అందజేసినట్లు తెలిపారు.

### నాగులపల్లి, మధురాపూర్‌లో..

**షాద్‌నగర్‌రూరల్ :** ఫరూఖ్‌నగర్ మండలంలోని నాగులపల్లి, మధురాపూర్ గ్రామాల్లోంగళవారం చేపట్టిన రెవెన్యూ సదస్సులకు తహసీల్దార్ పార్థసారథి హాజరై రైతుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. నాగులపల్లిలో 6, మధురాపూర్‌లో 5 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. వీటిలో మూడు విరాసతులను పరిష్కరించామని, మిగతా వాటిని ఉన్నతాధికారులకు పంపామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### మంతన్‌గోడ్, చౌదర్‌పల్లిలో..

**యాచారం :** మండల పరిధిలోని మంతన్‌గోడ్, చౌదర్‌పల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార అయ్యప్ప మాట్లాడుతూ.. మంతన్‌గోడ్‌లో 27, చౌదర్‌పల్లిలో 14 దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. గ్రామాల్లో ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కీర్తి సాగర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, మురళీకృష్ణ, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### ఈదులపల్లి, మామిడిపల్లిలో..

**నందిగామ :** మండల పరిధిలోని ఈదులపల్లి, మామిడిపల్లి గ్రామాల్లో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజేశ్వర్ మాట్లాడుతూ.. ఈదులపల్లిలో 19, మామిడిపల్లిలో 28 మంది రైతులు పలు సమస్యలపై ఫిర్యాదులు అందజేశారని తెలిపారు. వాటిని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు.

### సుద్దపల్లి, గిరికొత్తపల్లిలో..

**మాడ్గుల :** మండల పరిధిలోని సుద్దపల్లి, గిరికొత్తపల్లి గ్రామాల్లో తహసీల్దార్ వినయ్ సాగర్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రెండు గ్రామాల్లో రైతుల నుంచి 17 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

### బొదునంపల్లిలో..

**కేశంపేట :** మండల పరిధిలోని బొదునంపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ అజంఅలీ పాల్గొని రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. గ్రామంలో 4దరఖాస్తులు రాగా 2దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించినట్లు తెలిపారు. అలాగే లింగంధనలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 13దరఖాస్తులు వచ్చినట్లు వివరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల, ఆర్ఐ నివేధిత, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేయాలి

షాబాద్, జూన్ 3: కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా మైనార్టీ విభాగం కన్వీనర్ సయ్యద్ ఇబ్రహీం అన్నారు. మంగళవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని ఆరు గ్యారంటీల్లో భాగంగా హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో షాబాద్ మండల కన్వీనర్ జక్కని శివకుమార్, మతీన్, రావుల లక్ష్మి, గౌషియాబేగం తదితరులు పాల్గొన్నారు.

## ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

షాద్‌నగర్‌టౌన్, జూన్ 3 : ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని షాద్‌నగర్ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఐటీఐలో ప్రవేశం కోసం ఈ నెల 21వరకు ఆన్‌లైన్ ద్వారా https://iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు శిక్షణాధికారి అజయ్‌కుమార్ సెల్ 7416475164, మసూద్ సెల్ 8019263018 నంబర్లను సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మొయినాబాద్ జూన్ 3 : రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదరాబాద్ – బీజాపూర్ జాతీయ రహదారిపై సోమవారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు.. హిమాయత్ నగర్ గ్రామానికి చెందిన చంద్రశేఖర్ పని నిమిత్తం హైదరాబాద్ వెళ్లారు. పని ముగించుకొని సోమవారం అర్ధరాత్రి హైదరాబాద్ నుంచి హిమాయత్‌నగర్ వైపు వస్తుండగా మృగమని పార్కు సమీపంలో బైకు అదుపుతప్పడంతో డివైడర్‌ను ఢీకొట్టాడు. దీంతో తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# ఉదయం 11 దాటినా తెరుచుకోని తహసీల్దార్ కార్యాలయం



యాచారం, జూన్ 3 : మండల కేంద్రంలో ఉదయం 11గంటలు దాటినా మంగళవారం తహసీల్దార్ కార్యాలయం తలుపులు తెరుచుకోలేదు. రోజూ మాదిరి ఉదయం 9 గంటలకు తెరుచుకోవాల్సిన కార్యాలయం 11గంటలు దాటినా తాళం వేసి ఉండడం గమనార్హం. వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు అధికారుల కోసం ఎదురు చూశారు. భూభారతి రెవెన్యూ సదస్సులు ఉన్నాయనే సాకుతో అటెండర్లు సైతం కార్యాలయానికి సకాలంలో రాకపోవడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పాఠశాలలు, కళాశాలలు తెరుచుకునే సమయంలో విద్యార్థులు కులం, ఆదాయం, రెసిడెన్సీ, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలకోసం వస్తే అధికారులు లేకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ సదస్సులు కొనసాగినప్పటికీ కార్యాలయంలో జరిగే పనులు యథావిధిగా కొనసాగేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి



ఆరుట్లలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఆశ వర్కర్లు

మంచాల, జూన్ 3 : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో మంగళవారం ఆశ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, మెరుగైన విద్యా బోధన తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యా కమిటీ సభ్యుడు కంబాలపల్లి భాస్కర్, ఆశ వర్కర్లు అమృత, జ్యోతి, అలివేలు, పుష్పలత, విజయలక్ష్మి, నాగలక్ష్మి, మణి, సుజాత, సునిత, సరిత తదితరులు పాల్గొన్నారు.


## భూ సమస్యలను పరిష్కరించాలి



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

యాచారం, జూన్ 3 : రెవెన్యూ సదస్సుల్లో పేదల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సీపీఎం మండల మండల కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాచారం మండల పరిధిలో భూ సమస్యలు చాలా రోజుల నుంచి పేరుకుపోయి ఉన్నాయని, వాటిని పరిష్కరించడానికి ఆధికారులు చొరవ చూపాలని కోరారు. ఈ నెల 14, 15న నిర్వహించే సీపీఎం మండల కార్యకర్తల రాజకీయ శిక్షణా తరగతులకు సభ్యులందరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి అలంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, జంగయ్య, చందూనాయక్, మండల కమిటీ సభ్యులు ఫిరాటి వెంకటయ్య, తావు నాయక్, జగన్, బాలరాజు, మౌనిక, కార్యదర్శులు భూషణ్, రమేష్, యాదగిరి, శ్రీరాములు, సత్యానారయణ, బంటి, తదితరులు పాల్గొన్నారు.

## స్థిరమైన వ్యవసాయ విధానాలను అనుసరించాలి



ఇప్పలపల్లి రైతు వేదికలో మాట్లాడుతున్న వ్యవసాయశాఖ శాస్త్రవేత్త

కేశంపేట, జూన్ 3 : శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ రైతులు స్థిరమైన వ్యవసాయ విధానాలను అనుసరించాలని ఐకార్ సీఆర్ఐడీఏ అగ్రోమెట్ ప్రాజెక్టు కోర్డినేటర్ డాక్టర్ ఎస్‌కే బాల్ అన్నారు. మండల పరిధిలోని ఇప్పలపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారి శిరీష ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వికసిత కృషి సంకల్ప అభియాన్‌లో డాక్టర్ ఎస్‌కే బాల్ పాల్గొని మాట్లాడారు. పంట సాగు విధానాలను పక్కా అమలు చేయడంతోపాటు అధిక దిగుబడి ఉత్పత్తయ్యే తోటల సాగుపై దృష్టి సారించాలన్నారు. రోబోటిక్స్, డ్రోన్లు, కృత్రిమ మేధస్సు తదితర ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు సుధీర్, శ్రీకృష్ణ, ప్రియ, భార్గవి, ప్రతిభ, నాగశ్రీ, ఉద్యానవనశాఖ అధికారి హిమబింధు, ఏవోలు రాజేశ్వరి, అనిత, విస్తరణ అధికారులు పాల్గొన్నారు.



కొందుర్గు, జూన్ 3 : మండల కేంద్రానికి చెందిన ఫొటోగ్రాఫర్ మహేశ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ యువ నాయకుడు బోడంపాటి రవీందర్‌రెడ్డి తక్షణ సహాయం కింద రూ.5వేల నగదు అందజేశారు.



మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు.

– లబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 3